క్లుప్తంగా

డీఎన్నార్‌లో మత్స్య దినోత్సవం



ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

భీమవరం: స్థానిక డీఎన్నార్ కళాశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రత్యేక లక్షణాలు కలిగిన చేపలు, వివిధ రకాల వలలు, చేపల మేత వంటిని మోడల్స్ రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.శాంత కుమారి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు, చేపల పెంపకందారులకు సంఘీభావాన్ని ప్రదర్శించడానికి ప్రతి ఏటా నవంబర్ 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, ఏవో పి.రామకృష్ణంరాజు, బి.పద్మజ, కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉమా సోమేశ్వరునికి ప్రత్యేక అలంకరణ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ ఉమా సోమేశ్వర జనార్దన స్వామివార్ల దేవస్థానంలో స్వామివారికి మంగళవారం విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానానికి కార్తీక మాసోత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం భక్తుల దర్శనం టికెట్ల ద్వారా రూ.8,200లు, పూజా రుసుం మొత్తం రూ.11,932లు ఆదాయం వచ్చిందని ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు.

త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలి

భీమవరం: పేదలంతా సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం బేతపూడి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన ఇళ్ల స్థల పట్టాలను అందజేశారు. ఇళ్ల స్థలాలు పొందిన వారు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కొట్టి కుటుంబరావు, కడియం వెంకటేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు అయిభీమవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: మండలంలోని అయిభీమవరం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కందుల వాణి మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలన్నారు.

పకడ్బందీగా రీ సర్వే

పాలకోడేరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమి రీ సర్వే పకడ్బందీగా కొనసాగుతోందని భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు తెలిపారు. విస్సాకోడేరు సచివాలయంలో రీ సర్వేపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవోకు సర్పంచ్ బొల్ల శ్రీనివాస్ స్వాగతం పలికారు. సభలో ఆర్డీవో శ్రీనివాసులురాజు మాట్లాడారు. వందేళ్ల తర్వాత రీ సర్వేను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చునన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ హుస్సేన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ రాజు, ఆర్ఐ నాగభూషణం నాయుడు, వీఆర్వోలు పుల్లయ్య, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జార్జి ప్రసాద్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాల శాస్త్రవేత్తలకు శిక్షణ

భీమవరం: ఏపీ శాస్త్ర, సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-23లో జిల్లాస్థాయి విజేతలకు భీమవరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బాల శాస్త్రవేత్తలు, గైడ్ టీచర్లకు శాస్త్రీయ విధానంపై శిక్షణ ఇచ్చారు. బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా కో ఆర్డినేటర్ మల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్‌లో శాస్త్రీయ విధానాన్ని జీవన విధానంగా మార్చుకుని బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ రాజు, రిసోర్స్‌పర్సన్ జి.సుకుమార్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.లక్ష్మి, గైడ్ టీచర్స్ కె.అజయ్‌కుమార్, ఎం.రాధ, పి.రేవతి, పి.శ్రీదేవి, పి.ప్రకాష్ పాల్గొన్నారు.

ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

భీమవరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథి, వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను మాట్లాడుతూ చదువరుల సంఘం ఆధ్వర్యాన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, చదువుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



ఉండి: మహదేవపట్నంలో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



కాళ్ల: పెదఅమిరంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

భీమవరం: పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు నేరుగా అందాలంటే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాల్సిన అవసరముందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ అన్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య ఆధ్వర్యాన మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో అయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అందిస్తే.. దానికి భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిరిగానే భీమవరం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన పార్టీల నాయకులు అసత్య ప్రచారంతో రోడ్డెక్కుతున్నారని, దీనిని ప్రజలు గ్రహిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రేవూరి గోగురాజు, కోడే యుగంధర్, నల్లం రాంబాబు, గంటా సుందర కుమార్, భలే ఏసుబాబు, కానుబోయి వెంకట రమణ, కట్రెడ్డి సీతారామయ్య, కందికట్ల ఎడ్వర్డ్, సాలా శ్రీను, ఇంటి సత్యనారాయణ, పెన్నాడ శ్రీను, వేలూరి సాయి, బొత్సా ధర్మ, పైడిరాజు, జి.సీతారామ్, సాలా అశోక్, రేలంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే కావాలి

ఉండి: నమ్మి అధికారమిచ్చిన ప్రజలకు అండగా నిలబడి అభివృద్ధి చేశాడు కనుకనే మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనక దుర్గ మహంకాళి అన్నారు. మంగళవారం మండలంలోని మహదేవపట్నంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఏఎంసీ చైర్మన్ నక్కా వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే అంజనేయరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎంతగా నమ్మి ఓట్లు వేశారో.. అంతగా ప్రజల రుణాన్ని ఆయన తీర్చుకున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి చూపించారన్నారు. ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తుంటే ప్రతిపక్షాలు ఏమీ చేయలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఒక్క మహదేవపట్నంలోనే రెండు సచివాలయాల పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుమారుగా రూ.44.50 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేశారన్నారు. ఇంతగా ప్రజలకు అండగా నిలుస్తోన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగా నిలిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ప్రతిపక్షాలు పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రణస్తుల మహంకాళి, కడలి శ్రీను, కరిమెరక శివనాగరాజు, బులుసు రామకృష్ణ, సుంకర సింగినాయుడు, బలే శేఖర్, కోనాల రాముడు, కంచివర్ధన రాయుడు, కలవల సుబ్బయ్య, గంటా కృష్ణ, సుంకర శివ, బొచ్చా అచ్చారావు, గలావిల్లి ధనుంజయ, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

కాళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు తెలిపారు. మండలంలోని జువ్వలపాలెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరమో వివరించారు. గ్రామస్తులంతా విజ్ఞతతో ఆలోచించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పీవీఎల్ నర్సింహరాజు ను గెలిపించుకోవాలని కోరారు. గ్రామంలో గడిచిన నాలుగున్నరేళ్లలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి రూ.17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పార్టీ నాయకులు జవ్వాది సత్యనారాయణ, బిరుదు గడ్డ గంగాధర్, వీరమల్లు గంగయ్య, బిరుదు గడ్డ రమేష్, కట్టా వెంకట్రావు, కాటిక ఆనంద్ రాజ్, పంచాయతీ వార్డు మెంబర్లు, అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌కు జగనే ఉండాలి

ఆకివీడు: బంగారు భవిష్యత్‌కు మళ్లీ సీఎంగా జగనే కావాలని పలువురు మహిళలు తమ ఇళ్ల వద్ద నాయకులకు తెలియజేశారు. మండలంలోని చిన కాపవరం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, నాయకులు ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రభుత్వ పథకాలు అందిన తీరు, సంక్షేమ పథకాల పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇన్ని పథకాలు ఇస్తున్న జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. పేద పిల్లల భవిష్యత్‌కు అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు. నాలుగున్నరేళ్లలో పేద విద్యార్థులు కొత్తగా పాఠశాలల్లో చేరారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చదివిన విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సంపాదిస్తున్నారని యండగండి శ్రీను చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, జేసీఎస్ మండల కన్వీనర్ పుప్పాల పండు, సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మి, పార్టీ గ్రామ అధ్యక్షుడు నాతిరెడ్డి అన్నవరం, అల్లూరి తమ్మిరాజు, ఎస్కే హుస్సేన్, కత్తుల శ్రీను, ఉప సర్పంచ్ పెద్దింట్లు, పోలిశెట్టి కనకదుర్గ, నందమూరి సత్యవతి, కన్వీనర్లు వెంకట నారాయణ, రమేష్, సుబ్బారావు, సాయిబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు, వైద్య కళాశాలలు నిర్మిస్తున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ఎంపీపీ విజయ నరసింహరాజు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన పథకాలు వల్ల బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎంతోమంది లబ్ధి పొందారన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మనమంతా అండగా ఉందామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, దేవస్థానం కమిటీ చైర్మన్ పనసకర్ల మురళీకృష్ణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, చందు నాని, కొట్టి కుటుంబరావు, నామన మహేష్, తిరుమాని ధనంజయ రాజు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ అవసరం

పాలకోడేరు: ప్రతి మనిషికి కూడు, గూడు సమకూర్చుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరం అని పాలకోడేరు మండలం పరిషత్ చైర్మన్ భూపతిరాజు చంటిరాజు అన్నారు. మంగళవారం విస్సాకోడేరులో జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్8 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ పతాకాన్ని ఆష్కరించారు. నవరత్నాలు పథకాల ద్వారా కరోనా సమయంలో కూడా ఏ ఒక్క పేదవాడు ఇబ్బంది పడలేదని గుర్తు చేశారు. ప్రతి పేదవానికి ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలిచారని గుర్తు చేశారు. అందుకే రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంతిర కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, కటిక శ్రీదేవి ఉప సర్పంచ్ కందుల, నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, సహదేవరాజు, సామంతపూడి మాత్రాజు (బాబు), దుండి అశోక్‌బాబు, ఆరేపల్లి శ్రీనివాస్, వీరన్న, పెనుమాల రిచి, పాలా రాధాకృష్ణ, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగ మల్లేశ్వరరావు అన్నారు. కొణితివాడ 1లో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సచివాలయం పరిధిలో సుమారు రూ.25 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున కొనసాగుతుందని చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి లక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, కడలి ధర్మారావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు పద్మకళ, పెంటకోటి సైదేశ్వరరావు, గూడూరి ఓంకార్, నాగరాజు గోపాలకృష్ణంరాజు, కె.జ్యోతి, బీశెట్టి కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.



భీమవరం: భీమవరంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన నాయకులు



ఆకివీడు: మండలంలోని చిన కాపవరం సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకట్రాజు



భీమవరం అర్బన్: యనమదుర్రులో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ విజయ నరసింహరాజు



పాలకోడేరు: విస్సాకోడేరులో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, నాయకులు

సమాజం ఉండాలంటే ఆడబిడ్డ బతకాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ మహేశ్వరరావు



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ మహేశ్వరరావు

పాలకోడేరు: ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ మగ బిడ్డల కోసమే చూస్తున్నారని, అసలు సమాజం ఉండాలంటేనే ఆడబిడ్డ బతికి ఉండాలని జిల్లా వైద్యాధికారి మహేశ్వరరావు అన్నారు. పాలకోడేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాయంత్రం బేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సీహెచ్‌వీ రంగనాయుడు, డాక్టర్ స్వర్ణ నిరంజని అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి డీఎంహెచ్ఓ డాక్టర్ మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ మగబిడ్డతో సమానంగా ఆడబిడ్డను గౌరవించినప్పుడే సమాజం కూడా బాగుంటుందన్నారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ఓ జి.వెంకటరత్నం, సీహెచ్ఓ సత్యనారాయణ, సూపర్వైజర్లు శంకర్, అమ్మాజీ, నాగమణి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివించాలి

భీమవరం అర్బన్: ఆడపిల్లలను చదివిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని భీమవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి, సీడీపీవో పీకేవీ లక్ష్మీకాంతం అన్నారు. భీమవరం మండలంలోని కొవ్వాడలో మంగళవారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. పురుషుల కంటే ఆడపిల్లలే విద్యలో ఏటా ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్‌డీ రంగా, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి ప్రతి సృష్టి స్త్రీ



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఆకివీడు: సృష్టికి ప్రతి సృష్టి అయిన స్త్రీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆకివీడు సీడీపీఓ వాణీ విజయరత్నం అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాన్ని మండలంలోని సిద్ధాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆడపిల్లల్ని పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం, ఎదగనిద్దాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం విజయరత్నం మాట్లాడుతూ ఆడ పిల్లల కొరత అధికంగా ఉందని చెప్పారు. ప్రతి ఏటా ఆడ పిల్లల పుట్టుక శాతం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించి ఆడ పిల్లల పుట్టుక శాతం పెరిగే విధంగా, వాళ్ళ చదువును ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పీఆర్ రత్నకుమారి, జీఎంఎస్‌కే పుష్ప, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యం



దేగాపురంలో పంపుహౌస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం దేగాపురం, కొమరాడ, అనాకోడేరు గ్రామాల్లోని మంచి నీటి చెరువులకు రూ.69 లక్షలతో ఏర్పాటు చేసిన పంపింగ్ పైపులైన్‌లను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. లోసరి మెయిన్ ఛానల్ నుంచి గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో చేపలు, రొయ్యల చెరువుల వల్ల కలుషితమవుతుందని, గత 15 సంవత్సరాలుగా ఈ సమస్య ఉన్నదని, గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో రూ.69 లక్షలు నిధులు మంజూరు చేసి 3 వేల మీటర్లు పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు పంప్‌హౌస్, రెండు మోటార్లు, 5 ఎయిర్ వాల్వ్యూలు నిర్మించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.80 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీర్ఘకాలిక సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిష్కరించడంతో డేగాపురం, అనాకోడేరు, కొమరాడ గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తహసీల్దార్ వై.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ధనానంద్, సర్పంచ్‌లు బూరబత్తుల రామ్మూర్తి, రాట్నాల రామకృష్ణ స్వామి, జుత్తిగ కనక దుర్గాప్రసాద్, అల్లూరి రవికుమార్ రాజు, చిల్లే వెంకటేష్, రామాని శివాజీ వర్మ, కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, నామన మహేష్, తిరుమల విజయరామ్, తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి మా హయాంలోనే జరిగింది'

భీమవరం అర్బన్: నియోజకవర్గంలో అభివృద్ధి నాడు నేడు తన హయాంలోనే జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమవరం మండలంలోని కొత్తపూసలమర్రు గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. టీడీపీ, జనసేన నాయకులు మరోసారి మోసగించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ప్రతిరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ మరోపక్క ప్రారంభిస్తున్నామని వివరించారు. టీడీపీ, జనసేన నాయకులకు అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు 2014లో 600 హామీల పైగా ఇచ్చి నెరవేర్చకున్నా పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక సీట్లతో మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, గ్రామ సర్పంచ్ జల్లా కొండయ్య, ఎంపీటీసీ తిరుమాని తులసీరావు, ఉప సర్పంచ్ బర్రి నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కుల గణన పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ సర్వే పూర్తి చేయాలని డీఎల్‌డీఓ ఏవీ అప్పారావు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులకు కుల గణనపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ కుల గణన ద్వారా ప్రభుత్వ పథకాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రజలు మరింత పారదర్శకంగా పథకాలు పొందేందుకు కుల గణన ఉపయోగపడుతుందని అన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి చేపట్టే కుల గణన వారం రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యేడిద శ్రీనివాస్, ఎంపీడీవో ఎస్వీ భాస్కరరావు, డీటీ ఎస్వీఎస్ నాయుడు, ఇన్‌చార్జ్ డీఎల్పీఓ కె.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బృహత్తర కార్యక్రమం కుల గణన

ఆకివీడు: రాష్ట్రంలో చేపట్టిన కుల గణన బృహత్తర కార్యక్రమమని మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి అన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఆర్యవైశ్య కల్యాణ మందిరం వద్ద, మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కుల గణనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగర పంచాయతీ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో జ్యోతి మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాల అనంతరం కుల గణనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెర తీశారన్నారు. అట్టడుగు కులాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మి మాట్లాడుతూ కుల గణన పేదరికం నిర్మూలనకు దోహదపడుతుందని అన్నారు. కుల గణనకు ప్రజలు సహకరించాలని కోరారు. డీఎల్‌డీఓ అప్పారావు మాట్లాడుతూ కుల గణన వల్ల ఎవరికీ ఎటువంటి నష్టం ఉండదని ప్రజలకు చెప్పాలని సూచించారు. కుల గణన చేపట్టే విధానాన్ని వలంటీర్లు, ఆశాలు, యానిమేటర్లు, ఆర్పీలకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ కందుల వాణి, వైస్ ఎంపీపీ సైదాల సూర్యనారాయణ, పట్టణ జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, జి.ధనరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

కుల గణనపై అవగాహన

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి కుల గణనపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీఓ అప్పారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఏఎస్ఓ రాజు హాజరై సర్వే విధివిధానాలు తెలిపారు. సర్వే ఈనెల 27 నుంచి డిసెంబర్ 10 వరకు కొనసాగనున్నది.